www.apteachers.in

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## డివిజనల్ స్థాయి పర్యవేక్షక బృంద సభ్యుల విధులు - బాధ్యతలు

1. డివిజనల్ స్థాయి పర్యవేక్షక బృంద సభ్యులు తమకు కేటాయించబడిన డివిజన్ కేంద్రంలో పి.ఓ, RVM నియంత్రణలో సంబంధిత Dy.E.O నాయకత్వంలో పనిచేయవలసి ఉంటుంది.
2. ముందస్తు సందర్శన ప్రణాళిక (Tentaive Tour Programme) ని ప్రతి నెలా Dy.E.O మార్గదర్శకత్వంలో రూపొందించి పి.ఓ మరియు డి.ఇ.ఓలకు సమర్పించాలి.
3. నెలలో కనీసం 20 పాఠశాలలను సందర్శించాలి. పరిశీలనాపత్రాల ఆధారంగానే మానిటరింగ్ చేయాలి. Academic Guidance Register (A.G.R) లో పరిశీలనాంశాలు, సలహాలు, సూచనలు బలాలు, బలహీనతలను నమోదు చేయాలి.
4. పాఠశాలలో మాదిరి పాఠ్యబోధన బోధనోపకరణాల కిట్‌తో నిర్వహించాలి.
5. ప్రాథమిక పాఠశాలలను సందర్శించినపుడు (1 నుండి 5 తరగతులు) అన్ని సబ్జెక్టులను, ప్రాథమికోన్నత స్థాయిలో (6, 7, 8 తరగతులు) అన్ని సబ్జెక్టులలో ప్రగతిని విద్యాప్రమాణాల వారీగా పరిశీలించాలి. ఇదే విధంగా KGBV, RSTC, సీజనల్ హాస్టళ్లు మొదలైన వాటిని కూడా సందర్శించాలి. CAL, రేడియో కార్యక్రమాలు పరిశీలించి తగు సూచనలు ఇవ్వాలి.
6. పాఠశాలను సందర్శించినప్పుడు తరగతి వారీగా విషయాల వారీగా సిలబస్ ప్రగతిని పరిశీలించాలి.
7. తమ పరిధిలో ప్రతి నెలా జరిగే ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి, స్కూలు కాంప్లెక్స్ యం.ఆర్.సిలలో జరిగే సమావేశాలకు హాజరై విద్యాపరమైన సహకారం తమ సబ్జెక్టులలో అందించాలి.

www.apteachers.in

7. ప్రతి నెలా తాము సందర్శించిన పాఠశాలల సమాచారాన్ని మండలాల వారీగా క్రోడీకరించి, నివేదికను సంబంధిత Dy.E.O, P.O, D.E.O లకు సమర్పించాలి.

8. తమ డివిజన్ పరిధిలో మండలాల వారీగా పాఠశాలలకు సంబంధించిన వివరాలను సి.ఆర్.పి, MIS – Co-ordinator ల సహకారంతో సేకరించి, "డివిజన్ విద్యా సమాచారం" (Divisonal Educational Profile) తయారు చేయాలి. (ప్రతి మండలంలోని 0 - 14 బాల బాలికల వివరాలు, డ్రాపౌట్లు, పిల్లల హాజరు వివరాలు, ప్రగతి / గ్రేడుల వివరాలు, ఉపాధ్యాయులు, IERT లు, IIT లు విద్యావాలంటీర్లు మొదలగు వివరాలు ఈ ప్రొఫైల్‌లో ఉండాలి.)

9. తమ డివిజను పరిధిలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొని నివేదికలు రూపొందించి భద్రపరచాలి. (ఉదా: మేళాల నిర్వహణ, ప్రతిభాపాటవ పోటీలు, సైన్సు సంబరాలు, ఆటల పోటీలు, CWSN కార్యక్రమాలు NPEGEL కార్యక్రమాలు మొదలగునవి)

10. జిల్లా స్థాయిలో DPO ఆధ్వర్యంలో ప్రతినెల జరిగే సమీక్షా సమావేశాలకు పూర్తి సమాచారంతో హాజరు కావాలి. క్రోడీకరించిన నివేదికను సమర్పించాలి.

11. వివిధ స్థాయిలలో నిర్వహించే సమీక్షా సమావేశాలకు, టెలికాన్ఫరెన్సులకు పూర్తి సమాచారం (ప్రొఫైల్)తో హాజరు కావాలి. ఉన్నత స్థాయి అధికారులు (DEO, DIET, PO/AMO మొదలగువారు) సందర్శించినపుడు, వారికి తగిన సమాచారాన్ని ఇవ్వాలి. వారి సూచనలను అనుసరించాలి.

12. పాఠశాలను సందర్శించినపుడు పిల్లల నైపుణ్యత, పరీక్షలు, గ్రేడింగ్ విధానంను పరిశీలించాలి.

13. రాజీవ్ విద్యామిషన్ (ఎస్.ఎస్.ఎ) కార్యక్రమాలన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలి. రాష్ట్ర, జిల్లా కార్యాలయాల నుండి జారీ చేయు ఉత్తర్వులను అనుసరించి విధులు నిర్వహించాలి.